# GOVERNMENT DEGREE COLLEGE, KUPPAM.



Dr J Lakshmi Narayana , Principal

## NEWS LETTER, DECEMBER-2023

| S.No. | Date | Title of the Activity |
|---|---|---|
| 1 | 01.12.2023 | NSS Activity  World AIDS Day |
| 2 | 02.12.2023 | Computer Literacy Day |
| 3 | 05.12.2023 | Girls Sports Meet |
| 4 | 06.12.2023 | Dr.Ambedkar Death Anniversary Day |
| 5 | 06.12.2023 | Voter Awareness |
| 6 | 08.12.2023 | Field Trip |
| 7 | 13.12.2023 | Faculty Corner |
| 8 | 14.12.2023 | Meeting at Vizayavada |
| 9 | 22.12.2023 | Saraswathi Pooja |
| 10 | 22.12.2023 | Field Trip |
| 11 | 22.12.2023 | National Mathematic Day |
| 12 | 26.12.2023 | National Kho-Kho Championship |

01-12-2023 NSS Activity

World AIDS Day









## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమం






కుప్పం డిసెంబర్ 1 మనం న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు ప్రపంచ ఎయిడ్స్ డే ను పురస్కరించుకొని జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) మరియు జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా . జింకా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది ప్రాణాంతకమైన వ్యాధి అని , ఇది అసాంఘిక కార్యకలాపాల ద్వారా విచ్చలవిడి శృంగారం వలన వ్యాపిస్తుందని తెలిపారు. ప్రపంచం వ్యాప్తంగా అత్యధికులు ఎయిడ్స్ బారిన పడుతున్నారని , ఒక్క భారతదేశంలోనే ఇరవై నాలుగు లక్షలమంది ఎయిడ్స్ భారిన పడి బాధపడుతున్నారని అన్నారు . ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులలో దేశంలో రెండవ స్థానంలో ఉందని తెలియజేశారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ శ్రీ . వి . నారాయణమూర్తి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు . అదేవిధంగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపించకుండా మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని సూచించారు . ఈ సంధర్బంగా ఎయిడ్స్ వ్యాధి అవగాహన కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొంచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు . కళాశాల నుండి నలగాంపల్లి వరకు ఎయిడ్స్ అవగాహనా ర్యాలీని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

02-12-2023 Computer Literacy Day




## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైభవంగా .....

# ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం




**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 02:** కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు కంప్యూటర్ లిటరసీ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. జింకా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో కంప్యూటర్ వినియోగం పెరిగిందని, మొదటగా ప్రపంచవ్యాప్తంగా వెనుకబడిన కమ్యూనిటీలలో అవగాహన కల్పించడానికి మరియు డిజిటల్ అక్షరాస్యతను పెంచడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని, ముఖ్యంగా పిల్లలు మరియు స్త్రీలను సాంకేతికత మరియు డిజిటల్ విప్లవం వైపు నడిపించి సాకేతికంగా అభివృద్ధి సాధించిన ఫలితంగా మొదటగా 2001 ఎన్ ఐ ఐ టీ వారు ఈ అక్షరాస్యత దినోత్సవం జరుపుకున్నారని, నాటినుండి ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ రెండవ తేదీన కంప్యూటర్ పితామహుడు చార్లెస్ బాబేజ్ ను స్మరించుకుంటూ ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీ. వి. నారాయణమూర్తి మాట్లాడుతూ జనాభా పెరుగుతున్న దృష్ట్యా కంప్యూటర్ వినియోగం పెరిగిందని, మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగే విద్యార్థులందరికీ కంప్యూటర్ వినియోగ రంగంలో ఉద్యోగాల్లో స్థిరపడే అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ గణేష్, కె సి పెరుమాళ్, జి మురళీమోహన్, అప్ప తదితర అధ్యాపక అధ్యాపకేతర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

05-12-2023 Girls Sports Meet






06-12-2023 Dr.Ambedkar Death Anniversary Day






## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

కుప్పం డిసెంబర్ 6 మనం న్యూస్: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 6 వ తేదీ డాక్టర్.అంబేద్కర్ వర్ధంతి నీ రాజనీతి శాస్త్ర విభాగం వారు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింక లక్ష్మీ నారాయణ ప్రసంగిస్తూ అంబేద్కర్ గారి జీవిత విశేషాలు,ఆయన సాధించిన విజయాలను వివరించారు.అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ మూర్తి ప్రసంగిస్తూ నేటి యువత అంబేద్కర్ గారి జీవితాన్ని ఆదర్శం గా తీసుకోవాలి అని సూచించారు.అలాగే రసాయన శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ గణేష్ సార్ గారు ప్రసంగిస్తూ అంబేద్కర్ గారి బాల్యము, విద్యా భ్యాసం గురించి తెలియ చేశారు.అలాగే రాజనీతి శాస్త్ర విభాగము నుండి %జ%.శ్రీనివాసులు ప్రసంగిస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం గురించి ప్రస్తావిస్తూ దాని యొక్క ఆశయాలను,విలువలను అందరూ పాటించాలని సూచించారు. వాణిజ్య శాస్త్ర విభాగము నకు చెందిన డాక్టర్ చిరంజీవి ప్రసంగిస్తూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు వివరించారు. ఈ కార్య క్రమం లో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

06-12-2023 Voter Awareness







**కుప్పం: 'ఓటు అందరి హక్కు'**

ఓటు అన్నది అందరి హక్కు అని.. 18 ఏళ్లు పైబడిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని గుడిపల్లె తహసీల్దార్ గుర్రప్ప పేర్కొన్నారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపల్ నారాయణమూర్తి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ...

# ఓటర్స్ అవగాహనా సదస్సు



గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 08: ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఓటర్స్ అవగాహనా సదస్సు సం దర్భం నిర్వహించడంలో గుడిపల్లి తాసిల్దార్ మరియు డిప్యూటీ తాసిల్దార్, వ్యక్తిగతంగా అవగాహనతో పాటు ఓటర్ ఎన్రోల్మెంట్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా ... లక్ష్మీ నారాయణ అధ్యక్షత జరిగింది.18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి తమ పేరును ఓటర్ లిస్ట్ నందు నమోదు చేసుకోవాలని సూచించారు.వైస్ ప్రిన్సిపాల్ నారాయణమూర్తి గణేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

08-12-2023 Field Trip



13-12-2023 Faculty Corner

## సొంత ఖర్చులతోనే ఎంత దూరమైనా..



కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తున్న **వి. నారాయణమూర్తి** 20వ ఏటనే రక్తదానం చేయడం ప్రారంభించినట్లు చెప్పారు. ఆయన పనిచేసిన కళాశాలల్లో విద్యార్థులకూ అవగాహన కల్పిస్తున్నాడు. రక్తదాతలను కలుపుతూ ఓ గ్రూప్ తయారు చేసి అత్యవసర పరిస్థితుల్లో ఎవరికి ఏ గ్రూపు రక్తం కావల్సి వచ్చినా వెంటనే స్పందించి ప్రాణాలు నిలుపుతున్నారు. ఇప్పటి వరకు అత్యవసర పరిస్థితుల్లో 100కు పైగా ఇలాంటి పరిస్థితుల్లో ముందుకు వచ్చినట్లు తెలిపారు. అలాగే ఎన్‌సీసీ, రెడ్ రిబ్బన్ సమన్వయకర్తగా పనిచేస్తూ మెగా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు.

# దీటుగా బోధన.. తీరుగా సేవ

### రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న అధ్యాపకులు



డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల రక్తదానం

### ప్రజల్లో మరింత అవగాహన అవసరం..



### సొంత ఖర్చులతోనే ఎంత దూరమైనా..



### విద్యార్థి స్థాయి నుంచే రక్తదానం..



14-12-2024 Meeting at Vizayavada



22-12-2023 Saraswathi Pooja






22-12-2023 Field Trip






22-12-2023 National Mathematic Day

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైభవంగా... జాతీయ గణిత దినోత్సవం



**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 22**: కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గణిత మేధావి శ్రీ. శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించు కొని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి.నారాయణ మూర్తి మాట్లాడుతూ గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని, గణిత శాస్త్రం లేకుండా ఈనాడు ప్రపంచం ఏ రంగాలలోను ముందడుగు వేయలేమని,రోజూ వారి దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.అలాగే గణిత శాస్త్ర విభాగాధిపతి



జి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రామానుజం జీవిత విశేషాలను విద్యార్థులు స్ఫూర్తి పొందేలా చక్కని సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల గణిత పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది . విద్యార్థులు రామానుజం చిత్రాన్ని వివిధ రకాల రంగులతో చిత్రించి రామానుజంపై తమకున్న ప్రేమను చాటుకున్నారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి . అమరేష్ , ఎన్ . శ్రీనివాసులు,ఎన్.గణేష్ ,రంగయ్య , సాగర్ తదితర అధ్యాపక అధ్యాపకేతరులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల - కుప్పం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైభవంగా జాతీయ గణిత దినోత్సవం

**కుప్పం, నేటి ఆయుధం ప్రతినిధి, డిసెంబరు 22,** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు గణిత మేధావి శ్రీ. శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకొని గణిత



శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ. వి. నారాయణ మూర్తి మాట్లాడుతూ గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని, గణిత శాస్త్రం లేకుండా ఈనాడు ప్రపంచం ఏ రంగాలలోను ముందడుగు వేయలేమని, రోజూ వారి దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే గణిత శాస్త్ర విభాగాధిపతి శ్రీ . జి . రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రామానుజం జీవిత విశేషాలను విద్యార్థులు స్ఫూర్తి పొందేలా చక్కని సందేశం ఇచ్చారు . ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల గణిత పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది . విద్యార్థులు రామానుజం చిత్రాన్ని వివిధ రకాల రంగులతో చిత్రించి రామానుజంపై తమకున్న ప్రేమను చాటుకున్నారు . . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి . అమరేష్ , ఎన్ . శ్రీనివాసులు , ఎన్ . గణేష్ , రంగయ్య , సాగర్ తదితర అధ్యాపక అధ్యాపకేతరులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు .

26-12-2023 National Kho-Kho Championship







DEPARTMENT OF
PHYSICAL EDUCATION
S.V.UNIVERSITY GYMNASIUM


GPS Map Camera
Thenhipalam, Kerala, India
4VQR+76C, Korachankandy Rd, Thenhipalam, Kerala 673635, India
Lat 11.138481°
Long 75.890303°
25/12/23 05:23 PM GMT +05:30
Google




GPS Map Camera
Google
Thenhipalam, Kerala, India
4VQQ+XF9, Thenhipalam, Kerala 673636, India
Lat 11.140287°
Long 75.888864°
26/12/23 02:37 PM GMT +05:30